ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్

ఏపీ హైకోర్టు అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ ప్రమాణం

అమరావతి, ఆగస్టు 4, (రిపబ్లిక్ న్యూస్): ఏపీ హైకోర్టు అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్సింగ్ ఠాకుర్ ప్రమాణస్వీకారం చేయించారు.

తుహిన్ నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. తుహిన్ కుమార్ స్వస్థలం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కత్తుల కవిటి గ్రామం. 1994 మార్చి 9న బార్ కౌన్సిల్లో న్యాయవాదిగా ఆయన పేరు నమోదైంది. 2000-2004 మధ్య హైకోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా సేవలు అందించారు. 2010-14 మధ్య జీఎంసీ తరపున హైకోర్టులో స్టాండింగ్ కౌన్సిల్గా బాధ్యతలు నిర్వర్తించారు. 2016-17లో ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

సింగపూర్ ప్రభుత్వం రాష్ట్రం అభివృద్ధికి సహకరించేందుకు ముందుకొచ్చింది:మంత్రి నారాయణ

విజయవాడ, ఆగస్టు 4, (రిపబ్లిక్ న్యూస్): సింగపూర్తో చేసుకున్న ఒప్పందాలను గత ప్రభుత్వం రద్దు చేసిందని ఏపీ మంత్రి నారాయణ విమర్శించారు. తిరిగి సంబంధాల పునరుద్ధరించేందుకే ఆ దేశం వెళ్లామన్నారు. సింగపూర్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి సహకరించేందుకు ముందుకువచ్చిందన్నారు.

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో మున్సిపల్ కమిషనర్లు, అధికారులకు వర్క్షాప్ నిర్వహించారు. ఈసందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. ఏపీలో 7 వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్లను ఏర్పాటుచేశామని తెలిపారు. అక్టోబర్ 2 నాటికి 85 లక్షల టన్నుల వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేస్తామన్నారు. కలుషిత నీటి శుద్ధికి ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రానికి స్వచ్ఛభారత్లో లో ఐదు అవార్డులు వచ్చాయని గుర్తుచేశారు. అవార్డులు సాధించిన అధికారులకు అభినందనలు తెలిపారు.

రిపబ్లిక్ స్పోర్ట్స్

ఐదో టెస్టులో ముగ్గురే పేసర్లు ఎందుకు? సమాధానం ఇచ్చిన మోర్నీ.

ఇంగ్లాండ్ తో ఐదో టెస్టులో భారత్ కేవలం ముగ్గురు ప్రధాన పేసర్లతో బరిలోకి దిగింది. కనీసం పేస్ ఆల్రౌండర్ కూడా లేడు. మరోవైపు ఇంగ్లాండ్ పరిస్థితి కూడా ఇప్పుడు ముగ్గురు పేసర్లతోనే ఆడాల్సి వచ్చింది. దానికి కారణం ప్రధాన ఫాస్ట్ బౌలర్ క్రిస్వోక్స్ గాయం కారణంగా దూరమైన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ తొలుత నలుగురు ఫాస్ట్ బౌలర్లతోనే బరిలోకి దిగినా.. భారత్ మాత్రం ముగ్గురిని ఆడిస్తోంది. కనీసం స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ను కూడా తీసుకోలేదు. స్పిన్ ఆల్రౌండర్లు జడేజా, సుందర్ ఉన్నా వారితో ఎక్కువ ఓవర్లు వేయించలేదు. ఈ అంశంపై విమర్శలు వచ్చాయి. దీనిపై బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ స్పందించాడు. "ప్రతి మ్యాచ్కు ముందూ తుది జట్టుపై చర్చ జరుగుతుంది. పిచ్ ఎలా ఉంటుందో అంచనా వేసి ఫైనల్ XIపై నిర్ణయం తీసుకుంటాం. పిచ్ రోజురోజుకూ మారిపోతూనే ఉంటుంది. బౌలింగ్లో కంటే అదనంగా బ్యాటర్ ఉంటే బాగుంటుందని అనిపించింది. గత మ్యాచుల్లోనూ నాలుగో పేసర్ మరీ ఎక్కువ ఓవర్లు వేసిన దాఖలాలు లేవు. జడేజా, సుందర్కు పెద్ద స్పెల్స్ వేయగలరు. అందుకే, నాలుగో పేసర్ తోపాటు స్పెషలిస్ట్ స్పిన్నర్ వైపు వెళ్లకుండా ఎక్స్ట్రా బ్యాటర్ను తీసుకున్నాం. ఏ నిర్ణయమైనా జట్టు కోసమే తీసుకుంటాం" అని వెల్లడించాడు. ఐదో టెస్టు తొలి ఇన్నింగ్స్ భారత పేసర్లు సిరాజ్ (4/86), ప్రసిద్ధ కృష్ణ (4/62), ఆకాశ్ దీప్ (1/80) అదరగొట్టారు. ఇక రెండో ఇన్నింగ్స్లో నూ ఇప్పటివరకు పడిన ఆరు వికెట్లనూ వారే తీయడం గమనార్హం. ప్రసిద్ధ 3, సిరాజ్ 2, ఆకాశ్ దీప్ ఒక వికెట్ తీశారు.

లైఫ్సైన్సెస్ కంపెనీలకు రాజధానిగా హైదరాబాద్:సీఎం రేవంత్

హైదరాబాద్, ఆగస్టు 4, (రిపబ్లిక్ న్యూస్): లైఫ్ సైన్సెస్ కంపెనీలకు రాజధానిగా హైదరాబాద్ ఎదిగిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా కంపెనీ లిల్లీని గచ్చిబౌలిలో ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ కేంద్రంగా తయారైన ఔషధాలు, టీకాలు చాలా దేశాలకు ఎగుమతి అవుతున్నాయని తెలిపారు. ఫార్మా కంపెనీలకు ప్రత్యేక జీనోమ్ వ్యాలీ ఇక్కడ ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెట్టుబడులకు అనువైన వాతావరణం ఉందని అన్నారు. "రైజింగ్ తెలంగాణ 2047 లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. రాష్ట్రంలో ఫార్మా కంపెనీలకే ప్రత్యేకమైన జీనోమ్ వ్యాలీ ఉంది. మెడ్ టెక్నాలజీకి రాష్ట్రం ప్రత్యేకమైన హబ్ ఎదుగుతోంది" అని పేర్కొన్నారు.

గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు దిల్లీ పర్యటన.. రాష్ట్రపతి, ప్రధానితో భేటీ

దిల్లీ, ఆగస్టు 4, (రిపబ్లిక్ న్యూస్): రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

గోవా గర్నవర్గా నియమితులైన తర్వాత ఢిల్లీలో పర్యటిస్తున్న ఆయన.. తొలుత రాష్ట్రపతి భవన్కు చేరుకొని ద్రౌపదీ ముర్ముతో సమావేశమయ్యారు. అనంతరం పార్లమెంట్కు వెళ్లి ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు అమిత్, జేపీ నడ్డా, రామ్మోహన్నాయుడుతో వేర్వేరుగా భేటీ అయ్యారు. పార్లమెంట్ వద్ద అశోక్ గజపతిరాజుకు తెదేపా ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు స్వాగతం పలికారు.

రఘురామపై పెట్టిన కేసును కొనసాగించలేను.. సుప్రీంకోర్టుకు తెలిపిన ఫిర్యాదుదారు

దిల్లీ, ఆగస్టు 4, (రిపబ్లిక్ న్యూస్):ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుపై పెట్టిన కేసును ఇక కొనసాగించలేనని ఫిర్యాదుదారు ఫరూక్ బాషా సుప్రీంకోర్టుకు తెలిపారు. కేసును కొనసాగించేందుకు ఆయన సిద్ధంగా లేనట్లు సమాచారం పంపారని ఫరూక్ తరపు న్యాయవాది తెలిపారు. దీంతో అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది. 2022 జూన్లో రఘురామకృష్ణరాజు, ఆయన కుమారుడు భరత్పై ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఫరూక్ కేసు పెట్టారు. హైదరాబాద్లో బౌల్డర్హిల్స్లో ఉన్న రఘురామ ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని సీఆర్పీఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. అతడిని రఘురామ, ఆయన భద్రతా సిబ్బంది కలిసి స్థానిక గచ్చిబౌలి పోలీసు స్టేషన్లో అప్పగించి ఫిర్యాదు చేశారు. మరోవైపు డ్యూటీలో ఉన్న తనపై దాడికి పాల్పడ్డారని అదే పీఎస్ లో రఘురామకృష్ణ రాజు, ఆయన కుమారుడు భరత్, సీఆర్పీఎఫ్ సిబ్బందిపై కానిస్టేబుల్ ఫరూక్ ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈక్రమంలో తమ ఫిర్యాదు పట్టించుకోకుండా తమపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై హైకోర్టులో రఘురామ కృష్ణరాజు పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్పై తాజాగా జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ ధర్మాసనం విచారణ జరిపింది. ఫిర్యాదు చేసినవారిపైనే ఎదురు కేసు పెట్టారని రఘురామ తరపు న్యాయవాది వాదనల సందర్భంగా తెలిపారు. వరుస ఘటనల వివరాలు కోర్టుకు అందించాలని రఘురామ తరపు న్యాయవాదికి ధర్మాసనం ఆదేశించింది. అదే సమయంలో ఫిర్యాదుదారు ఫరూక్ బాషా తరపు న్యాయవాది జోక్యం చేసుకున్నారు. కేసు కొనసాగించేందుకు ఫిర్యాదుదారు సిద్ధంగా లేనట్లు సమాచారం పంపారన్నారు.

విచారణకు హాజరైన అనిల్కుమార్ యాదవ్

నెల్లూరు, ఆగస్టు 4, (రిపబ్లిక్ న్యూస్): మాజీ మంత్రి, వైకాపా నేత అనిల్ కుమార్ యాదవ్ నెల్లూరు డీఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న కుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యల కేసులో అనిల్ను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఇదే కేసులో ప్రసన్నకుమార్ రెడ్డితోపాటు మరో ముగ్గురిని పోలీసులు విచారించారు. అనిల్ కుమార్ యాదవ్ విచారణ నేపథ్యంలో డీఎస్పీ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

'సృష్టి' కేసు.. తవ్వేకొద్దీ బయటపడుతున్న మరిన్ని అక్రమాలు..

హైదరాబాద్, ఆగస్టు 4, (రిపబ్లిక్ న్యూస్): సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ సంస్థ నిర్వాహకులు ఐవీఎఫ్ చికిత్సకు వచ్చిన వారిని సరోగసి పేరిట మోసం చేసి డబ్బులు తీసుకున్నారని ఫిర్యాదులు అందాయి.

ఈ మేరకు గోపాలపురం పోలీసులు మరో 4 ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారు. తమకు అందించిన మెడికల్ రిపోర్టులు తీసుకొచ్చి బాధితులు ఫిర్యాదు చేస్తున్నారు. నల్గొండకు చెందిన దంపతుల నుంచి ఫెర్టిలిటీ నిర్వాహకురాలు నమ్రత రూ.44 లక్షలు కాజేసింది. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, సదానందం, చెన్నారావు, అర్చన, సురేఖపై కేసు నమోదైంది. హైదరాబాద్కు చెందిన బాధితురాలి ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదైంది. సరోగసి చేస్తామని బాధితురాలికి నమ్రత హార్మోన్ ఇంజక్షన్లు ఇచ్చింది. కొన్ని రోజుల తర్వాత కల్యాణి గ్యాంగ్ విశాఖకు పిలిచి స్పెర్మ్ తీసుకొని పంపింది. ఈ వ్యవహారంలో సరోగసి పేరుతో రూ.18 లక్షలు కాజేశారు. ఈ ఘటనకు సంబంధించి నమ్రత, డా. విద్యులత, కల్యాణి, శేషగిరి, శ్రీనివాసరెడ్డిపై కేసు నమోదైంది. ఎన్నారైలను కూడా నమ్రత గ్యాంగ్ మోసం చేసినట్లు ఫిర్యాదు అందింది. బాధితుల నుంచి రూ.25 లక్షలు కాజేశారు. దీంతో నమ్రతపై పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్కు చెందిన బాధితుల నుంచి ఈ గ్యాంగ్ రూ.50 లక్షలు కాజేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, చెన్నారావు, సురేఖపై కేసు నమోదు చేశారు.

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

ఇంటి చిట్కాలు

గంజినీటిని పారబోస్తున్నారా, కొన్ని వంటల్ని గంజినీటితో చేస్తే వాటిలోని పోషకాలన్నీ అందుతాయి, అవేంటంటే

చిన్నతనంలో అన్నం వండిడనప్పుడు గంజి తీసేవారు. వాటిని సూప్లా తాగేవారు. కానీ, రోజులు పెరిగే కొద్దీ ఈ గంజిని తీయట్లేదు. తీసినా పారబోస్తున్నారు. కానీ, ఈ గంజిని ఎలా వాడాలో తెలుసుకోండి.

గంజిలో ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని రెగ్యులర్గా తీసుకోవడం వల్ల చాలా లాభాలున్నాయి. ఇదివరకటి రోజుల్లో గంజిని సూప్లా తీసుకునేవారు. కానీ, రాన్రాను అది తగ్గింది. పారబోయడం, చెట్లకి పోయడం, ఇతర పనులకి వాడుతున్నారు. కానీ, వీటిని కూడా మనం రోజువారీ వంటల్లో వాడుకోవచ్చు. వాటిలోని గుణాలను పొందొచ్చు. వీటివల్ల వంటలకి రుచి పెరుగుతుంది. పైగా పోషకాలన్నీ అందుకున్నవారవుతారు. కొంచెం ఆలోచించి మనం రోజూ ఈ నీటిని వంటల్లో పోసి వండొచ్చు. దీంతో వంటలకి రుచి పెరుగుతుంది.

సాస్, గ్రేవీస్

సాసెస్, గ్రేవీస్ చేసినప్పుడు ఈ నీటితో చేయండి. చాలా టేస్టీగా వస్తాయి. ఇందులోని స్టార్చ్ వంటలకి సిల్కీ టెక్చర్ని ఇవ్వడమే కాకుండా ఎక్స్ట్రా థిక్నెస్ని యాడ్ చేస్తుంది. కాబట్టి, హ్యాపీగా వాడుకోవచ్చు.

స్మూతీస్

మనం స్మూతీస్ చేసుకునేటప్పుడు వాటిలో నీటిని పోసి గ్రైండ్ చేస్తుంటాం. అలా కాకుండా బియ్యం నీటిని పోసి గ్రైండ్ చేస్తే అందులోని విటమిన్స్, మినరల్స్ మనకి అందుతాయి. ఫ్లేవర్ కూడా బాగుంటుంది. పండ్లు, ఆకుకూరలని ఈ బియ్యం నీటితో మిక్సీ పట్టి తాగడం వల్ల హెల్దీ డ్రింక్ తాగినవారవుతారు.

బేకింగ్

బేక్ చేసేటప్పుడు చాలా మంది నీరు లేదా పాలని వాడతారు. అలాంటప్పుడు కొన్ని సార్లు ఈ నీటిని కూడా వాడొచ్చు. బియ్యంలోని స్టార్చ్ కారణంగా బేక్ చేసిన ఫుడ్ టెక్చర్స్, టేస్ట్ చాలా బాగుంటుంది. దీని వల్ల బేకింగ్ ఫుడ్స్ సాఫ్ట్, ఫ్లఫీగా కూడా వస్తాయి.

ఉడికించేందుకు

సాధారణంగా మనం ఇళ్లలో క్వినోవా, ఇతర గ్రెయిన్స్ని ఉడికిస్తుంటాం. అలాంటప్పుడు నార్మల్ నీరు పోస్తుంటారు. అలా కాకుండా ఓ సారి ఈ గంజినీటిని పోసి ఉడికించండి. దీని వల్ల టెక్చర్, టేస్ట్ చాలా బాగా పెరుగుతుంది. రెగ్యులర్గా వాడితే మంచి రిజల్ట్స్ ఉంటాయి. కూరల్ని ఉడికించేందుకు కూడా ఈ నీటిని వాడొచ్చు. దీని వల్ల కూడా కూరల రుచి పెరుగుతుంది.

సూప్స్

ఈ రైస్ వాటర్ని మనం మంచి సూప్స్లా తయారుచేసుకోవచ్చు. మీరు వేరే ఇతర సూప్స్ చేసినప్పుడు అందులో ఈ నీరు పోయండి. దీంతో రుచి పెరుగుతుంది. చికెన్ నూడుల్స్ సూప్స్, వెజిటేబుల్ సూప్స్ ఇలా వేటికైనా ఈ నీటితో వండి చాలా టేస్టీగా ఉంటాయి. ఈ నీటితో ఓట్స్ వంటివి వండితే చాలా మంచిది. దీని వల్ల ఓట్స్ రుచి బాగుంటుంది. పోషకాలు కూడా అందుతాయి.

వాడే ముందు

అయితే ఈ నీటిని వాడే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటంటేగంజినీటిని బాగా వడపోయాలి.మొత్తం గంజినీటితోనే కాకుండా కొద్దిగా యాడ్ చేయాలి. లేదంటే వంటల రుచి పూర్తిగా మారిపోతుంది. స్టార్చ్ ఎక్కువగా ఉంటుంది. తాజా బియ్యం నీటిని వాడడం వల్ల టేస్ట్ బాగుంటుంది.